సూర్య
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 4 ఏప్రిల్ 2025 పేజీలు 8

## 5న ముప్పాళ్ళలో సీఎం పర్యటన

### భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ, కలెక్టర్



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీన బాబు జగజీవన రావు జయంతి వేడుకలను పురస్కరించుకొని చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో నిర్వహించు భారీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర

2

### అత్యద్భుత పర్యాటక ప్రాంతంగా

# మంగినపూడి

**■ బీచ్ అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయి ■ సమగ్ర ప్రణాళిక రూపొందించాం : ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ ను అత్యద్భుత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం రాత్రి మంత్రి రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ లతో కలిసి మంగినపూడి బీచ్ ను పరిశీలించారు. అక్కడి ఆహ్లాదకర వాతావరణ గమనించిన ముఖ్య కార్యదర్శి బీచ్ అభివృద్ధికి ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంగినపూడి బీచ్ అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్కు, భీమవరం రేపల్లె గుంటూరు తదితర ప్రాంతాలకు మంగినపూడి బీచ్ దగ్గరగా ఉందన్నారు. ఈ బీచ్ సురక్షితమైనదే కాకుండా ఇక్కడ 200 ఎకరాల భూమి కూడా అందుబాటులో ఉందని, అందులో ఇప్పటికే 150 ఎకరాల భూమిని

మిగతా 2లో

### చారిత్రాత్మక నగరం

# మచిలీపట్నం

**బందరు కోటను పర్యాటక సర్క్యూట్‌లో చేర్చేందుకు పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి**

**కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరం వారసత్వ సంపద గల చారిత్రాత్మక నగరమని, బందరు కోటను పర్యాటక సర్క్యూట్ లో చేర్చేందుకు పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కేంద్ర రాష్ట్ర పురావస్తు శాఖల అధికారులతో కలిసి నగరంలోని బందరు కోటను, డచ్ల స్మశాన వాటికను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ బందరు కోటను సందర్శించి చుట్టూ కలియతిరిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురావస్తు శాఖ, విజయవాడ సహాయ సంచాలకులు స్వామి నాయక్ మాట్లాడుతూ బందరు కోట 17వ శతాబ్దంలోనిదని, డచ్ లు ఈ కోటను వ్యాపార కేంద్రంగానూ, సైనికుల శిక్షణకు, ఆయుధ గారంతో పాటు, ఆసుపత్రిగా కలెక్టర్కు వివరించారు. అప్పట్లో మచిలీపట్నం నుండి ఎక్కువగా వస్త్రాలు, సుగంధ ద్రవ్యాల వ్యాపారం జరుగుతుండేదన్నారు. 1864లో తుఫాను వచ్చి అంతా దెబ్బతినిందన్నారు. ఇక్కడ గోడలు సున్నము, జనుము, కోడిగుడ్లు, నల్ల బెల్లం, కరక్కాయ వంటి వస్తువులతో కలిపి గోడలను పటిష్టం చేయడం జరుగుతుందని వివరించారు. కేంద్ర పురావస్తు శాఖ కన్సల్టెంట్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మొదటి దశలో బందరు కోటలో పైకప్పు పునరుద్ధరణ, గన్ పౌడర్ మ్యాగజైన్

మిగతా 2లో

# సీసీ రోడ్లతో...

2లో

## కళకళలాడుతున్న పల్లెటూళ్లు

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి ఆధ్వర్యంలో విస్తృత గ్రామీణ అభివృద్ధి సాకారం**

**రూ.27,64,95,000లతో 44.6 కిలోమీటర్ల మేర 449 సీసీ రోడ్లు మంజూరు**

**వరద ప్రభావిత గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం**

**నియోజకవర్గంలో ఇప్పటికే 427 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి**

## విద్యార్థుల విజయానికి వేదికగా గ్రాడ్యుయేషన్ డే

**శ్రీ చైతన్య ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మీ**



వివరాలు 8 లో

(మొదటిపేజీ తరువాయి)

## 5న ముప్పాళ్ళలో సీఎం పర్యటన



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న నేపథ్యంలో గురువారం ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మి షా, ఇతర శాఖల అధికారులతో కలిసి చందర్లపాడు ముప్పాళ్ళ గ్రామంలోని సభా వేదిక, హెలిపాడ్ ప్రదేశం పరిసర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాటు చేయు బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... ఈనెల 5వ తేదీన చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో బాబు జగ్జీవన రావు జయంతి వేడుకలలో పాల్గొనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మినిస్టర్లు, వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు ప్రజలు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ముప్పాళ్ళ గ్రామ పరిసర ప్రాంతాలలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని చేయు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, పార్కింగ్ ప్రదేశాలు, గ్రామ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం నందిగామ సబ్ డివిజన్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం అయ్యి ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిపాడ్, సభా స్థలంలో, పరిసర ప్రాంతాలలో భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు, ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశించే విధంగా, వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మి షా, డి.సి.పి.లు కె. ఎం. మహేశ్వర రాజు, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ట్రైనీ ఐ. పి. ఎస్. మనీషా, ఏ.డి.సి.పి.లు జి. రామ కృష్ణ, ఎ.వి.ఎల్.ప్రసన్న కుమార్, నందిగామ ఎ.సి.పి. ఎ. బి. జి. తిలక్, ఇతర ఏ.సి.పి.లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చారిత్రాత్మక నగరం మచిలీపట్నం

మరమ్మతు పనులు చేపట్టాలని అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామని, అవి ఆమోదించారని నిధులు రావాల్సి ఉందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇదివరకు బందరు కోటను సందర్శించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించినప్పటికీ ఏమాత్రం పనులు జరగడం లేదని ఇకనైనా ఈ విషయం తీవ్రంగా పరిగణించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైతే తాను ఢిల్లీలోని పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ తో కూడా నిధుల మంజూరు విషయమై మాట్లాడుతామన్నారు. మచిలీపట్నం చాలా ప్రాశస్త్యం ఉన్న ప్రదేశమని, పర్యాటకులకు ఆసక్తి రేకెత్తించే ప్రదేశం అన్నారు. రానున్న రోజుల్లో బందరు కోటను ఒక మ్యూజియం లాగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా బందరు కోట చరిత్రను వివరించే సౌండ్ అండ్ లైట్ షో ను కూడా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కోటలో ప్రతి చోట చరిత్రను వివరించే ఫలకాలను ఏర్పాటు చేయాలన్నారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్, బందరు కోట, శ్రీ పాండురంగ స్వామి దేవాలయం కలుపుతూ ఒక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.తదనంతరం జిల్లా కలెక్టర్ నగరంలోని డిమార్ట్ వద్ద గల డచ్ స్మశాన వాటికను పరిశీలించారు. అక్కడ మంచినీటి కుళాయి ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగాతగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ బాపిరాజుకు సూచించారు. మచిలీపట్నంలోని పిల్లలకు నగర చారిత్రాత్మక విశేషాలు సరిగా తెలియవని, వారికి కూడా అవగాహన కలిగించే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సూచించారు. తదుపరి కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బందరు నగరం చాలా చారిత్రాత్మక ప్రాముఖ్యత గల ప్రాంతం అన్నారు.కేంద్ర రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులను పిలిపించి నగరంలో బందరు కోట, స్మశాన వాటిక తదితర ఏమేమి ముఖ్యమైన చారిత్రాత్మక ప్రదేశాలు ఉన్నాయో వాటిని గుర్తించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని సూచించామన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేంద్ర ప్రభుత్వ పురావస్తు శాఖ ఉప పర్యవేక్షకులు ఎంఎస్ శివకుమార్, కన్సల్టెంట్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్, రాష్ట్ర పురావస్తు శాఖ ఉపసంచాలకులు సురేష్, సహాయ సంచాలకులు స్వామి నాయక్, జిల్లా పర్యాటక అధికారి రామ లక్ష్మణ్,మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, తహసిల్దారు మధుసూదన్, ఎస్సై యేసు బాబు, స్థానిక ప్రముఖులు వైయస్ సిలార్, తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# అత్యద్భుత పర్యాటక ప్రాంతంగా మంగినపూడి



(మొదటిపేజీ తరువాయి)

గుర్తించామన్నారు. మిగిలిన 50 ఎకరాల భూమిని కూడా గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశించిన విధంగా మంగినపూడి బీచ్ అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ బీచ్ ప్రజలకు ముఖ్యంగా పిల్లలకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని, వాటర్ స్పోర్ట్స్ కూడా ఇక్క.డ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పి పి పి పద్ధతిలో స్వదేశీ దర్శన్ పథకం కింద బీచ్ లో రిసార్టులు, హోటల్లు,తదితర అభివృద్ధి పనులు చేపట్టుటకు 108 నుంచి 150 కోట్ల రూపాయలు వ్యయం అయ్యే అవకాశం ఉందన్నారు. ఆ మేరకు సమగ్ర ప్రణాళికతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు సిద్ధం చేశామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2018 సంవత్సరం జూన్లో మంగినపూడి బీచ్ ఉత్సవాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించామని, 10 లక్షల మంది జనాభా వచ్చారని, హెలికాప్టర్, ప్యారా గ్లైడింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులు ఎంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేశామన్నారు. ఆ తదుపరి వచ్చిన ప్రభుత్వం బీచ్ ఉత్సవాలను నిర్వహించలేదని మరల తాము వచ్చే మే 15వ తేదీ నుంచి బీచ్ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నానున్నారు. కియా కింగ్, బీచ్ కబడ్డీ జాతీయ క్రీడలను కూడా ఈసారి మంగినపూడి బీచ్లో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. బీచ్ ఉత్సవాలను నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు.రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రతి సంవత్సరము 20% వృద్ధి, ఉపాధి అవకాశాలు పర్యాటక రంగంలో లభించే అవకాశం ఉందన్నారు. మతసంబంధంగాను, బీచ్ల అభివృద్ధి పరంగా పర్యాటక రంగం బాగా జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 972 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉందనీ, 9 బీచ్లను గుర్తించామని, అందులో సూర్యలంక బీచ్ లో అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. రెండవ బీచ్గా మంగినపూడి బీచ్ ను అభివృద్ధి పరుస్తామని, హైదరాబాదు, నరసాపురం, విజయవాడ తదితర ప్రాంతాలకు ఎంతో దగ్గరగా ఉందని, మంచి ఆదాయం వచ్చే సామర్థ్యం గల ప్రదేశం అని, ముఖ్యంగా వారాంతపు సెలవుల్లో ఇక్కడికి చాలామంది పర్యాటకులు వస్తున్నారన్నారు . ఈ బీచ్ లో రాత్రిపూట కూడా ఉండేందుకు వీలుగా రిసార్టులు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు విశ్రాంతి గదులు తదితర కనీస సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. అలాగే జల క్రీడలు కూడా ఏర్పాటు చేస్తానన్నారు. ఇందుకోసం కనీసం100 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వ పథకం 2.0 లోనుండి నిధులు సమకూర్చుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పిపిపి పద్ధతిలో ఒరిస్సా రాష్ట్రంలో టెంట్లు సెట్లు మౌలిక సదుపాయాలు తాత్కాలికంగా 45 నుంచి 60 రోజుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, అదే తరహాలో ఇక్కడ కూడా ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే శీతాకాలానికి బీచ్ ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రి కొలు రవీంద్ర నేతృత్వంలో మంగినపూడి బీచ్ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ బీచ్ కు మంచి ఆదాయం లభించే సామర్థ్యం ఉందన్నారు. విజయవాడ, హైదరాబాదు తదితర ప్రాంతాలకు బీచ్ చాలా దగ్గరగా ఉందన్నారు. ఈ బీచ్కు సందర్శించే పర్యాటకులకు మంచి అనుభూతి కలిగే విధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ పర్యటనలో మంత్రి, ప్రత్యేక కార్యదర్శి, జిల్లా కలెక్టర్ వెంట పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు వై.వి.ప్రసన్నలక్ష్మీ, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్డిఓ స్వాతి, ఏపీపీఎఫ్సీఎస్ చీఫ్ కన్సల్టెంట్ కె లక్ష్మీనారాయణ, ఆర్కిటెక్ట్ మధు, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, తహసిల్దారు నాగభూషణం తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లతో కళకళలాడుతున్న పల్లెటూళ్లు

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి ఆధ్వర్యంలో విస్తృత గ్రామీణ అభివృద్ధి సాకారం**

**రూ.27,64,95,000లతో 44.6 కిలోమీటర్ల మేర 449 సీసీ రోడ్లు మంజూరు**

**వరద ప్రభావిత గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం**

**నియోజకవర్గంలో ఇప్పటికే 427 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా విస్తృతంగా సీసీ రోడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం అవనిగడ్డ నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తయింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సారథ్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా విస్తృతంగా సీసీ రోడ్ల నిర్మాణం చేశారు. నియోజకవర్గంలో ఇటీవల కృష్ణానది వరదలకు గురైన గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్లు మంజూరు చేసి నిర్మించారు. అవనిగడ్డ నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.27 కోట్ల 64 లక్షల 95 వేలతో 44.6 కిలోమీటర్ల మేర 449 సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి ఇప్పటికి 427 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. అవనిగడ్డ మండలంలో రూ.5 కోట్ల 78 లక్షల 40 వేలతో 9.54 కిలోమీటర్ల మేర 107 సీసీ రోడ్లు మంజూరు చేసి ఇప్పటికి 104 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. చల్లపల్లి మండలంలో రూ.4 కోట్ల 91 లక్షల 55 వేలతో 8.28 కిలోమీటర్ల మేర 80 సీసీ రోడ్లు మంజూరు చేసి 75 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఘంటసాల మండలంలో రూ.3కోట్ల 16లక్షల 25 వేలతో 4.94 కిలోమీటర్ల మేర 46 సీసీ రోడ్లు మంజూరు చేసి 46 నిర్మాణం పూర్తి చేశారు. కోడూరు మండలంలో రూ.4కోట్ల 52 లక్షలతో 6.84 కిలోమీటర్ల మేర 65 సీసీ రోడ్లు మంజూరు చేసి ఇప్పటికి 62 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. మోపిదేవి మండలంలో రూ.4కోట్ల 91 లక్షల 60 వేలతో 7.94 కిలోమీటర్ల మేర 80 సీసీ రోడ్లు మంజూరు చేసి ఇప్పటికే 74 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. నాగాయలంక మండలంలో రూ.4కోట్ల 35 లక్షల 15 వేలతో 7.06 కిలోమీటర్ల మేర 71 సీసీ రోడ్లు మంజూరు చేసి ఇప్పటికే 66 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు.

## నేల భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన

**పెడన, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి. రంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో డా. ఎమ్. వెంకటలక్ష్మి (సర్వేపోషణ విభాగం) నేతృత్వంలో కెమలాపురం పంచాయితీ ఉప్పల లవగుంట గ్రామంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టి నమూనాలను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పరీక్షించుకోవడం వల్ల నేలలోని సూక్ష్మ, ప్రధాన పోషకాలు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకోవచ్చని తెలిపారు. అలాగే, ఉదజని సూచిక, ఎమా సూచిక, సేంద్రియ కార్బన్ స్థాయిలను గుర్తించి, అవసరమైన ఎరువులను సమతుల్యంగా వినియోగించుకునే అవకాశముందని వివరించారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకాన్ని సమతుల్యం చేసుకోవడం వల్ల నేల కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, ఖర్చులను తగ్గించుకోవచ్చని ఆమె తెలిపారు. భూసార పరీక్షలు కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రయోగశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పద్మావతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సరికొత్త ఆరా, అవాన్సర్, జెడి ఎయిర్ కూలర్ల శ్రేణిని విడుదల చేసిన క్రాంప్టన్




**విజయవాడ, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ :** ముంబై – వేసవి సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్న సమయంలో, కూల్‌గా ఉండటం ఇకపై విలాసవంతమైన విషయం కాదు – ఇది ఒక అవసరంగా మారింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అధిగమించడంలో వినియోగదారులకు సహాయపడేందుకు, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, తన నమ్మకం, నాణ్యత, మన్నికకు ప్రసిద్ధి చెందుతూ, తన తాజా ఎయిర్ కూలర్ శ్రేణిని – ఆరా, అవాన్సర్, జెడి శ్రేణిని ప్రవేశపెట్టింది. ఫ్యాన్స్, రెసిడెన్షియల్ పంపుల విభాగంలో చ1 బ్రాండ్‌గా తన నైపుణ్యాన్ని మరింత పెంచుకుంటూ, క్రాంప్టన్ వినూత్న, వేగవంతమైన శీతలీకరణ పరిష్కారాలతో వినియోగదారుల ప్రధాన సమస్యలను పరిష్కరించడం కొనసాగిస్తోంది. ఈ కొత్త సమూనాలు మెరుగైన శీతలీకరణ, వేగవంతమైన ఉపశమనం, అధిక సౌకర్యాన్ని అందించేందుకు రూపొందించబడ్డాయి. ప్రతి ఏడాది ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో, చల్లగా, సౌకర్యవంతంగా ఉండటం వినియోగదారులకు, ముఖ్యంగా సుదీర్ఘ వేసవి పగలు, రాత్రుల్లో పెద్ద సవాలుగా మారింది. ఎయిర్ కూలర్లు తక్షణ ఉపశమనం కోసం ఖర్చుతో కూడుకున్న పరిష్కారాన్ని అందించగలిగినా, పరిమిత అవగాహన కారణంగా భారతదేశంలో వాటి వినియోగం తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో, క్రాంప్టన్ తన తాజా ఎయిర్ కూలర్ శ్రేణి – ఆరా, అవాన్సర్,, జెడి లను ప్రవేశపెట్టింది. ఇవి శక్తివంతమైన శీతలీకరణ, మెరుగైన పోర్టబిలిటీ, రోజువారీ సౌలభ్యాన్ని అందించేందుకు రూపొందించబడ్డాయి. రాత్రి సమయంలో ప్రశాంతమైన నిద్రకైనా, ఇంటి పనుల సమయంలో చల్లగా ఉండటానికైనా, మీ అవసరానికి తగినచోట సౌకర్యాన్ని అందించేందుకు క్రాంప్టన్ ఎయిర్ కూలర్లు మిమ్మల్ని అనుకూలంగా ఉంచేందుకు రూపొందించబడ్డాయి.

## నయారా బంకు మోసాలు అరికట్టాలని విజ్ఞప్తి




**నందిగామ, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** మండలంలోని అడవి రావులపాడు నయారా డీజిల్ బంక్ వద్ద డీజిల్ రీడింగ్ హెచ్చుతగ్గులు మోసాలు జరుగుతున్నట్టు పలువురు వినియోగదారులు గురువారం నాడు సూచించారు. హెచ్చుతగ్గుల పై అదేమని ప్రశ్నిస్తే తేడా ఏమీ రావట్లేదని ఎదురుదాడి దిగుతున్నారని,డీజిల్ మోటార్ ఆన్ చేయగా డీజిల్ పోయకుండానే 7. 76 రూ., 0.8 తేడా చూపుతుంది.3 నెలల నుండి ఇలా జరుగుతుందని, మోస పోయామని నయారా బంకు యాజమాన్యంపై చేస్తున్న డీజిల్, పెట్రోల్ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయమే నయారా పెట్రోల్, డీజిల్ బంక్ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డీజిల్, పెట్రోల్ వినియోగదారులు కోరుతున్నారు.

## చంద్రబాబు పర్యటన ప్రాంతాన్ని పరిశీలించిన డీసీపీ



**చంద్రల్లపాడు, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** మండలం లోని ముప్పాళ్ళ గ్రామంలో ఈనెల 5 తారీఖున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా బహిరంగ సభ స్థలి, హెలిపాడ్ ప్రాంతాన్ని ఏసిపి తిలక్ తో కలిసి ఎన్టీఆర్ జిల్లా డీసీపీ మహేశ్వర రాజు పరిశీలించారు.పోలీస్ అధికార సిబ్బందికి తగు సూచనలు తెలిపారు గ్రామమంతా ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహణ



**పమిడిముక్కల ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, కార్యాలయసిబ్బంది పాల్గొని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. మండలంలో వివిధ పథకాలకు సంబంధించి 585 మంది దరఖాస్తు చేయగా వీరిలో 444 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎండిఓ వెంకటేశ్వరరావు తెలిపారు. బీసీ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా 49 మందికి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా 444 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరి సర్టిఫికెట్లు, ఇతర ధ్రువీకరణ పత్రాలను అధికారులు తనిఖీ చేశారు. అనంతరం త్వరలో ఎంపికైన లబ్ధిదారుల వివరాలు ప్రకటిస్తామని ఈ సందర్భంగా ఎండిఓ తెలిపారు.

## కార్పొరేషన్ ఋణాల పరిశీలనకు 582 మంది హాజరు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలం లోని బీసీ, వివిధ కార్పొరేషనుల సబ్సిడీ ఋణాల దరఖాస్తుదారుల పరిశీలన కార్యక్రమం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఎంపిడిఓ టి.విజయసారథి, ఏఓ ఇమ్రాన్‌ల నేతృత్వం లో పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు ఋణ దరఖాస్తులు, జతపరిచిన సంబంధిత ధృవ పత్రాలు అసలు, నకళ్ళను పరిశీలించి, దరఖాస్తుదారులను ధృవీకరణచేసారు. అనంతరం ఎంపిడిఓ, వివిధ బ్యాంకుల అధికారులు ఋణ దరఖాస్తులను, దరఖాస్తుదారుల వివరాలు, ఆర్థిక పరిస్థితులు, చేపట్టనున్న యూనిట్లపై అవగాహనను పరిశీలించి, ఇంటర్వ్యూ లను పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ విజయసారథి మాట్లాడుతూ వివిధ కార్పొరేషనుల ద్వారా అందించే 67 ఋణ యూనిట్లకు సమర్పించిన 735 దరఖాస్తుదారులకు గాను 582 మంది పరిశీలనకు హాజరయ్యారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న ఋణ దరఖాస్తుదారులతో ఎంపిడిఓ కార్యాలయం కిటకిటలాడి సందడి ఏర్పడింది.. పరిశీలన ఎలా జరుగుతుంది, దరఖాస్తుదారులు ఏవిధంగా పరిశీలనా కార్యక్రమంలో పాల్గొనాలో తదితర విషయాలను గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు వివరిస్తూ, క్రమ పద్ధతిలో కౌంటర్ల వద్ద పరిశీలన పూర్తికావడాన్ని పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శులు ఎలీషారావు, రాజేష్, సుధారాణి, వెంకటేశ్వరరావు, భాగ్యరాజ్, విజయ్, కరీమ్ తదితరులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడ నుండి ముంబై విమాన సమయం మార్చాలని కేంద్రమంత్రిని కోరిన ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి విజయవాడ నుంచి ముంబైకి నడుస్తున్న ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానాల సమయాల మార్పు విషయంపై కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న విమాన సమయాలు ప్రయాణికులకు, ముఖ్యంగా వాణిజ్య, విద్య, వైద్య అవసరాలతో విజయవాడ నుండి ముంబైకి వెళ్లే ప్రజలకు అనుకూలంగా లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు,ఎదురవుతున్నాయని, ప్రస్తుతం సాయంకాలం సమయంలో మాత్రమే విజయవాడ నుండి ముంబై కి ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలు నడుపుతున్నారని, ఒకే సమయంలో ఉండటం వలన ముంబై లో పని ఉన్నవారు తప్పనిసరిగా ముంబై లో రాత్రి వేళ ఎక్కువ ఖర్చుతో గడపవలసి వస్తున్నదని, అదే సమయాలలో మార్పు జరిగి ఉదయం వేళలో విజయవాడ నుండి ముంబై కి విమానాలు నడపటం వలన కార్యాలయాలు పనిచేసే సమయంలో వెళ్లి పనులు పూర్తి చేసుకొని సాయంత్రానికి తిరిగి విజయవాడ చేరుకోవచ్చునని, అప్పుడు సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు.ఈ విషయమై కేంద్ర పౌర విమానయాన మంత్రిని స్వయంగా కలిసి వివరించి, ఈ విషయంలో త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రిని ఎంపీ బాలశౌరి కోరారు.




## 11న 7300 ఎంఏహెచ్ బ్యాటరీతో ఐక్యూ జెడ్10 లాంచ్

**గుంటూరు, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ జెడ్10 సిరీస్‌ను 2025 ఏప్రిల్ 11న భారత్ లో లాంచ్ చేయనుంది. ప్రధానంగా కళాశాల విద్యార్థులు, యువ నిపుణులను లక్ష్యంగా చేసుకున్న ఐక్యూ జెడ్10 భారతదేశపు మొట్టమొదటి, అతిపెద్ద 7300 ఎమ్ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్ యవర్ 1 ఇది భారీ వాడకంతో కూడా రెండు రోజులకు పైగా సులభంగా ఉంటుంది. ఇది 0.789 సెంటీమీటర్ల మందంతో భారతదేశపు స్లిమ్ 7300 ఎమ్ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్ 2, ఇది విద్య, సామాజిక జీవితం, పాఠ్యేతర కార్యకలాపాలను నిరంతరం సమతుల్యం చేసే యువ మెగా టాస్కర్లకు సరైన ఎంపిక. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 ప్రాసెసర్ పై పనిచేసే ఐక్యూ జెడ్10 8.2ఎల్ ం కంటే ఎక్కువ ఆకట్టుకునే ఎంటియు బెంచ్ మార్క్ స్కోర్ తో నిలుస్తుంది. సెగ్మెంట్3 లో 5000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్ నెస్ తో ప్రకాశవంతమైన క్వాడ్ కర్వ్డ్ అమోఎల్ఈడీ డిస్ ప్లేను కలిగి ఉంది. ఐక్యూ జెడ్ 10 లో 90 వాట్ల ఫ్లాష్ ఛార్జ్ కూడా ఉంది. ఇది ఎల్లప్పుడూ ప్రయాణంలో ఉండే యువతకు అనువైనది. ఐక్యూ జెడ్10 ప్రీమియం సౌందర్య డిజైన్ ను కలిగి ఉంది. ఇది స్టైలిష్ ఫ్రేమ్, విజువల్ గా సిమెట్రిక్ ఫ్రంట్, బ్యాక్ డ్యూయల్ కర్వ్ లను కలిగి ఉంది. విలాసవంతమైన స్టెల్లార్ బ్లాక్ అత్యాధునిక గ్లేసియర్ సిల్వర్ అనే రెండు ఆకర్షణీయమైన కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉండనుంది.

## బండ్రెడ్డి రామారావుకు నివాళులర్పించిన జనసేన నాయకులు



**పామర్రు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ తండ్రి రామారావు దశదిన కార్యక్రమంలో పామర్రు నియోజవర్గంలోని జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, పామర్రు మండల అధ్యక్షులు గుంప గంగాధర రావు, కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి అంబటి రాజ్యలక్ష్మి, తోట్లవల్లూరు మండల ప్రధాన కార్యదర్శి బర్మా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానంలో దహన వాటిక, ప్రహరీ గోడ నిర్మాణాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





**తోట్లవల్లూరు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండల పరిధిలోని బొద్దపాడు గ్రామం లో గల హిందూ స్మశాన వాటిక లో ప్రహరీ గోడ, దహన వాటిక నిర్మాణాల కోసం గురువారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా భూమి పూజ నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మంజూరైన 7.5 లక్షల రూపాయలు, జిల్లా సీనరేజ్ నిధులు ఏడు లక్షల రూపాయలు కలిపి మొత్తం 14.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ పనులకు ఆయన భూమి పూజ చేశారు. అలాగే గ్రామపంచాయతీ నిధులతో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం చుట్టూ ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను కుమార్ రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మూడే శివశంకర రావు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గుడ్లవల్లేరు సంపద కేంద్రాన్ని సందర్శించిన స్వచ్ఛ భారత్ మిషన్ బృందం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు పంచాయతీ ఆధ్వర్యంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని స్వచ్ఛ భారత్ మిషన్ ఫైనాన్స్ మేనేజర్ విజయశేఖర్ వారి బృందం గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుడ్లవల్లేరు విచ్చేసిన స్వచ్ఛ భారత్ మిషన్ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్మాణ తీరుతెన్నులు, చెత్తను సేకరించడం, గ్రేడింగ్ చేసి తొట్లలో నింపడం, తొట్లలో వర్మీ కంపోస్టు తయారీ చేస్తున్న విధానాల గురించి పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ విజయసారధి, పంచాయతీ ఎన్నికల్లో కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావులను, పారిశుద్ధ్య పనుల నిర్వాహకులతో చర్చించి, కేంద్రంను సమూలంగా పరిశీలించారు. కార్యక్రమంలో చంద్రాల కార్యదర్శి చాపరాల రాజేష్, కార్యాలయ సిబ్బంది దుర్గారావు, శ్రీనివాసరావు, నాగరాజు, పారిశుద్ధ్య పనుల నిర్వాహకులు రాజీవ్, శ్రీరామ్ లు పాల్గొన్నారు.

## విజయ గణపతి ఆలయ శంకుస్థాపనలో ఎమ్మెల్యే



**పామర్రు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :** పామర్రు శివారు కంచర్లవానిపురంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ విజయ గణపతి స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దైవభక్తితో గ్రామస్తులు ఆలయ నిర్మాణానికి విరాళాలు సేకరించి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. త్వరితగతిన ఈ ఆలయ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. విజయ గణపతి ఆశీస్సులతో నిర్మాణం వేగవంతంగా జరిగి ప్రతిష్టా కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణం లో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన పామర్రు జనసేన నాయకులు



**పామర్రు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను గురువారం మచిలీపట్నం వెళుతుండగా మార్గమధ్యంలో పామర్రు బైపాస్ వద్ద స్థానిక జనసేన నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు మండలం జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉదయభానును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## హనుమాన్ ఆలయంలో కూసం ఫౌండేషన్ చలివేంద్రం ప్రారంభం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయం (కూసం వారి హనుమాన్ ఆలయం) ప్రాంగణంలో భక్తుల, ప్రయాణీకుల, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు కూసం ఫౌండేషన్ చలివేంద్రం (ఉచిత చల్లని త్రాగునీటి సేవ) ను గురువారం ప్రారంభించారు. వేసవి కాలంలో భక్తులకు, ప్రయాణికులకు నీటి అవసరాన్ని తీర్చుతూ, ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించడం ద్వారా ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా పెట్టుకొని అందరికీ త్రాగునీరు అందుబాటులో ఉండేలా చేసే మహోన్నత ఆలయ సమాజ సేవా కార్యక్రమం చేపట్టిన కూసం ఫౌండేషన్ కూసం కృష్ణ మోహనరావు, కృష్ణ ప్రసాద్, సోదరులు ను భక్తులు, పెద్దలు అభినందించారు.

# బొడ్డపాడులో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కుమార్ రాజా





**తోట్లవల్లూరు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 31.80 లక్షల రూపాయల అంచనాలతో నిర్మించిన ఆరు సిసి రోడ్లను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నిధులు మూడున్నర లక్షలతో నిర్మించిన ఎన్టీఆర్ రచ్చబండను కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కుమార్ రాజా మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలోని బొడ్డపాడు గ్రామం అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర కలిగిన గ్రామంగా గుర్తింపు పొందిందన్నారు. అటువంటి గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. రానున్న రెండు నెలల కాలంలో మరిన్ని నిధులను ఏర్పాటు చేయటం ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అభివృద్ధి పనులకు రెండు కోట్లు కేటాయించినట్లు అవుతుందని చెప్పారు. మొదటి నుండి తనకు అండగా నిలబడిన ఈ గ్రామ ప్రజలకు తాను రుణపడి ఉంటానని, అందులో భాగంగానే నిధుల కేటాయింపులో కూడా అధిక భాగం కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువు గ్రామస్తులు డొంక రోడ్లను అభివృద్ధి పరచాల్సి ఉందని కోరగా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని, అయినప్పటికీ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. గత అప్పులను కొంతమేరకు చెల్లిస్తూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూడా నిధులను కేటాయిస్తున్నారని, వాటి ఆధారంగా గ్రామాలను అభివృద్ధి పరచుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. చిన్న చిన్న పొరపాట్లు, తప్పిదాలు జరిగిన నాయకులు, కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. పార్టీపై అలకతో దూరం కావడం మంచి పద్ధతి కాదని, సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరింపచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూడే శివశంకరరావు, ఉప సర్పంచ్ కూనపరెడ్డి శివశంకరరావు, ఎండిఓ కేవిఎస్ రవికాంత్, పంచాయతీరాజ్ ఏఈ శరాబందిరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి దోనె రమాదేవి, మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాంబాబు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కనగాల వెంకట సత్యనారాయణ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత గ్రామంలోని నందమూరి తారకరామారావు, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కుమార్ రాజా పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

# డివిఆర్ ఏరియా హాస్పిటల్‌కు స్ట్రీట్ లైట్స్ అందజేత





**నందిగామ, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:** గత కొంతకాలంగా హాస్పిటల్ ప్రాంగణంలో వెలగని స్ట్రీట్ లైట్స్ నీ హలో చైర్మన్ కార్యక్రమంలో భాగంగా కాల్ చేసిన వెంటనే 24 గంటల్లో సమస్యను చైర్ పర్సన్ పరిష్కరించారు దేవినేని వెంకటరమణ ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, హాస్పటల్ సూపర్డెంట్ అభ్యర్థన మేరకు హాస్పిటల్ ఆవరణంలో స్ట్రీట్ లైట్స్ వెలగటం లేదు అని నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి దృష్టికి తీసుకురాగా వెంటనే కార్యాలయ సిబ్బందికి తెలియజేసి హాస్పటల్ కి కావాల్సిన స్ట్రీట్ లైట్స్ను వెంటనే సమకూర్చడం జరిగింది. అనంతరం హాస్పిటల్ చైర్మన్, డాక్టర్స్, సిబ్బంది కలిసి హాస్పిటల్ ని పరిశీలించి హాస్పటల్‌లో ఉన్న రోగులను, గర్భిణీ స్త్రీలతో వారితో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.. తెలిపిన వెంటనే సమస్యను పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్ కి, చైర్మన్ కృష్ణకుమారి కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగేశ్వరావు హాస్పటల్ సూపర్డెంట్, కూటమి నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ 3వ జోన్‌కు నీటి విడుదలను 2000 క్యుసెక్కులకు పెంచాలి




**నందిగామ, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు తెలంగాణ ప్రభుత్వం సాగర్ జలాలను పూర్తి స్థాయిలో విడుదల చేసిన నేపథ్యంలో రెడ్డిగూడెం మండలం, మద్దులపర్వ లోని 5.961 కి.మీ. రెగ్యులేటర్ దగ్గర విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదాల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు తదితరులు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ లతో, స్థానిక ఎన్.ఎస్.పి. అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ సమయంలో ఈ రెగ్యులేటర్ నుండి నూజివీడు బ్రాంచి కాలువకు 500 క్యుసెక్కులు, మైలవరం బ్రాంచి కాలువకు 650 క్యుసెక్కులు నీటిని విడుదల చేయటం గమనించారు. ఈ సందర్భంగా గురువారం మద్దెలపర్వ నుండి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బోర్డర్ కు ఈరోజు 1635 క్యుసెక్కులు విడుదల చేసిందని, అక్కడి నుండి 117 కి.మీ. దగ్గర 1190 క్యుసెక్కులు డిశ్చార్జి రాగా దిగువకు విడుదల చేస్తున్నామని, ఇంకా మైలవరం బ్రాంచి కాలువ పరిధిలో చివరి ప్రాంతమైన మూలపాడు, ఇబ్రహీంపట్నం, చెవుటూరు మేజర్లకు ఇంకా సాగునీరు అందక తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని పైన వున్న తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో సాగర్ నీటి విడుదల పరిమితిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ పైనుంచి వస్తున్న సాగర్ జలాలను కింద తీవ్ర నీటి ఎద్దడి దృష్ట్యా మైలవరం బ్రాంచ్ కాలువకు 650 క్యుసెక్కులు, నూజివీడు బ్రాంచ్ కాలువకు 500 క్యుసెక్కులు సమన్వయం చేసుకుని ఇస్తున్నామని ఇంకా నూజివీడు బ్రాంచి కాలువ పరిధిలో చివరి ఆయకట్టులో వున్న మాచవరం, నూజివీడు, బాపులపాడు, జక్కంపూడి మేజర్లకు, కేసరపల్లి మైనరు కు కనీసం ఒక్క చుక్క కూడా సాగునీరు ఇంతవరకు అందలేదని, దీనివల్ల ఆయకట్టులో తీవ్ర నీటి ఎద్దడి నెలకొని రైతులు సాగునీరు, తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అని అన్నారు. 3వ జోన్ కు 14 టి.ఎం.సి. ల అధికారిక వాటా ఉన్నప్పటికి నేటి వరకు అరకొరగా 5 టి.ఎం.సి.లు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందని ఈ రోజు 3వ జోన్ కు ఇస్తున్న 1635 క్యుసెక్కుల నీటి డిశ్చార్జిని 2000 క్యుసెక్కులకు పెంచి ఏప్రిల్ 15 వరకు సాగునీటిని విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ లు కొల్లి శ్రీనివాసరెడ్డి (రెడ్డిగూడెం), పామర్తి శ్రీనివాసరావు (నున్న), ఏలూరు జిల్లాకు చెందిన డి.సి. ఛైర్మన్ రాపర్ల బాలకృష్ణ (ముసునూరు), కృష్ణాజిల్లాకు చెందిన డి.సి. ఛైర్మన్ దేవినేని సత్యనారాయణ (మడిచర్ల), ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎ.లోకేశ్వరి, వి.జయరాజు, కె.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో మొట్టమొదటి 'చాయ్ బన్సూరి' ఏర్పాటుతో..

# సంగీతానికి ప్రాణం పోసిన తాజ్ మహల్ టీ

## టీ తయారీ సంగీత ప్రదర్శనగా మారే మొట్టమొదటి తరహా క్యాంపెయిన్

**విజయవాడ, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్, నేడు ప్రత్యేకంగా రూపొందించిన బ్రూక్ బాండ్ తాజ్ మహల్ 'చాయ్-బన్సూరి'ని ఆవిష్కరించింది. ఇది కెటిల్ నుంచి ఆవిరి సంగీతాన్ని సృష్టించడమే కాకుండా, టీ తయారీని మంత్రముగ్ధులను చేసే సింఫొనీగా మారుస్తుంది. ఈ సంచలనాత్మక సృజనాత్మకతను మైండ్‌షేర్, ఓగిల్వీ భాగస్వామ్యంతో రూపొందించి, అందుబాటులోకి తీసుకువచ్చారు.

తాజ్ మహల్ టీ మొదటి నుంచి భారతీయ శాస్త్రీయ సంగీతానికి గర్వకారణంగా ఉంది. తన ఘన వారసత్వాన్ని రూపొందించిన లెంజడరీ కళాకారులతో కలిసి పనిచేస్తుంది. దీని హృదయంలో 'సుకూన్ కే పాల్' అనే ఫిలాసఫీ ఉంది - ప్రశాంతతో కూడిన స్వచ్ఛమైన క్షణాలు, ఇక్కడి సంగీతం, రుచి, ప్రశాంతతో కలిసి చివరి సిప్ పూర్తయిన అనంతరమూ చక్కని అనుభవం కొనసాగేలా చేస్తుంది. బ్రూక్ బాండ్ తాజ్ మహల్ చాయ్ బన్సూరి ఈ సారాన్ని ముందుకు తీసుకెళ్తుంది. వారసత్వం, కళాత్మకత, తేనీటిని ఇంతకు ముందు ఎన్నడూ చూడని విధంగా మిళితం చేస్తుంది. టీ కెటిల్ ఒక వినూత్నమైన డిజైన్‌ను కలిగి ఉంది. దాని వెలుపలి వంపు వేణువు (బన్సూరి)లా ఉంటుంది. ఆవిరి దాని ద్వారా బయటకు వెళుతుంది. టీ కాచుతున్నప్పుడు, ఆవిరి వేణువు గుండా ప్రవహించి, రాగ్ హంసధ్వనిని వినిపిస్తుంది. ప్రశాంతమైన భవానీ ద్వీపం నేపథ్యంలో, కృష్ణా నది సమీపంలో సున్నితంగా ప్రవహిస్తుంటుంది. ఈ ఏర్పాటు టీ కాయడం, శాస్త్రీయ సంగీతాన్ని వినిపించడం సరళమైన చర్యగా మరపురాని అనుభవంగా మిళితం చేస్తుంది. అతిథులు వేదిక వద్ద ఉన్న తాజ్ మహల్ టీ హౌస్ పాప్-అప్‌లో ఒక కప్పు తాజ్ మహల్ టీని ఆస్వాదించవచ్చు. భారతీయ శాస్త్రీయ సంగీతం ప్రశాంతమైన రాగాల్లో మునిగితేలుతూ, తమ సొంత 'సుకూన్' క్షణాన్ని అన్‌లాక్ చేసుకోవచ్చు. హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఫుడ్స్ అండ్ రిఫ్రెష్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివ కృష్ణమూర్తి మాట్లాడుతూ, "తాజ్ మహల్ టీ అనేది అత్యుత్తమ భారతీయ టీ, గొప్ప భారతీయ శాస్త్రీయ సంగీతానికి పర్యాయపదం. దీన్ని వేడుకగా ఆచరించుకునేందుకు తాజ్ మహల్ చాయ్ బన్సూరి ఒక అద్భుతమైన మార్గం. గతేడాది కేన్స్ లయన్ అవార్డు గెలుచుకున్న, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన తాజ్ మేఘ్ సంతూర్‌కు విలువైన కొనసాగింపుగా, ఇది ప్రజలను 'వా తాజ్' అని పిలుస్తుందని నేను ఆశిస్తున్నాను" అని ధీమా వ్యక్తం చేశారు. క్రియాశీలతను విస్తృతం చేసేందుకు, ఛానెల్ టాప్ షోలలో ఒకటైన పడమటి సంధ్యారాగంలో ప్రత్యేకమైన సమగ్రతకు తాజ్ మహల్ టీ జీ తెలుగుతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. మీడియా-మొదటి ఆవిష్కరణలో, బ్రూక్ బాండ్ తాజ్ మహల్ చాయ్ బన్సూరి ఇన్‌స్టాలేషన్ ఆవిష్కరణను వీక్షించేందుకు ప్రధాన పాత్ర విజయవాడకు వెళ్లడంతో, ఒక షో కథాంశంలో నిజ జీవిత యాక్టివేషన్ ఒక కీలకమైన క్షణంగా మారింది. ఈ ఏకీకరణ ఈ ప్రాంతంలోని ఇళ్లలోకి సంగీత అద్భుతాన్ని తీసుకువెళుతూ, ప్రేక్షకులలో ఆసక్తికరమైన చర్చకు తెరతీసింది. ప్రధాన కథానాయకుడితో పాటు మాయాజాలాన్ని అస్వాదించే అవకాశం కోసం అభిమానులు కూడా పోటీలో పాల్గొన్నారు. అయితే ఇన్‌ఫ్లుయెన్సర్ నేతృత్వంలోని డిజిటల్ క్యాంపెయిన్ ఈ ఇన్‌స్టాలేషన్‌ను దేశవ్యాప్తంగా విస్తరించింది. "తాజ్ మహల్ చాయ్ బన్సూరిపై మా సహకారం ఆవిష్కరణల సరిహద్దులను అధిగమించేం దుకు, సంప్రదాయాన్ని సాంకేతికతతో సజావుగా మిళితం చేసేందుకు మా నిబద్ధతకు ఇది ఒక ఉదాహరణ. టీ కాచడం అనే సాధారణ చర్యను ఆకర్షణీయమైన బహుళ ఇంద్రియ 'సుకూన్ క్షణం'గా మార్చుతున్నాము. తాజ్ మహల్ టీ కోసం చేపట్టిన ఈ క్యాంపెయిన్, అసాధారణమైనదాన్ని రూపొందించేందుకు వ్యూహాత్మక మీడియా నైపుణ్యాన్ని, సృజనాత్మక నైపుణ్యాన్ని కలిపి హిందూస్తాన్ యూనిలీవర్, ఓగిల్వీ, మైండ్‌షేర్‌లతో సహకారం శక్తిని ప్రతిబింబిస్తుంది" అని మైండ్‌షేర్ దక్షిణాసియా సీఈఓ అమీన్ లఖానీ పేర్కొన్నారు. "తాజ్ మహల్ టీ భారతదేశం వ్యాప్తంగా ప్రజలు ఎంతో ఇష్టపడే బ్రాండ్. శాస్త్రీయ సంగీతంతో దాని అనుబంధం, నిబద్ధత అందరికీ తెలుసు, ప్రకటనలకు మించి ఇది విస్తరించింది. దీన్ని సజీవంగా తీసుకువచ్చేందుకు, మేము బ్రూక్ బాండ్ తాజ్ మహల్ చాయ్ బన్సూరి అనే ఇన్‌స్టాలేషన్‌ను ఏర్పాటు చేశాము. విజయవాడలో ఉన్న స్టాండ్‌లలో ఒక పెద్ద టీ పాట్. కానీ ఇక్కడ సరదా భాగం ఏమిటంటే - ఇది కేవలం ఒక కళాఖండం కాదు. ఇది పనిచేసే టీ పాట్, సంగీత వాయిద్యం. టీ మరిగించడం ప్రారంభించి, ఆవిరి పైకి లేచిన తర్వాత, వేణువు యంత్రాంగంతో రూపొందించబడిన టీ పాట్ వెలుపలి వంపు సంగీతాన్ని వినిపిస్తుంది. సరళంగా చెప్పాలంటే, వేణువును సంగీతాన్ని వినిపిస్తుంది. ముందుగా రికార్డ్ చేయబడిన సంగీతం ఇక్కడ ఉండదు. తేనీరు కాగుతుంటే వేణునాదం వినిపిస్తుంది. ఇది చాలా సుదీర్ఘమైన పరిశోధన ప్రయాణం, కదిలే భాగాలన్నింటినీ స్థానంలో ఉంచడానికి మా సహనానికి పరీక్ష. తెలివైన వినియోగదారులు, ఫ్రిట్జ్, జయేష్ నేతృత్వంలోని మా సమర్థవంతమైన బృందంతోనే ఇదంతా సాధ్యం అయింది. మా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. రజనీష్ బోలియా మా మేక్-ఇట్-హాపెన్ మ్యాన్ కాబట్టి అతను తప్పనిసరి. "ఈ పని మిమ్మల్ని ప్రతిరోజూ లేచి పనికి వచ్చేలా చేస్తుంది" అని ఓగిల్వీ ఇండియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్లు హర్షద్ రాజాధ్యక్ష, కైనాజ్ కర్మాకర్ వ్యాఖ్యానించారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కుటుంబ సభ్యునికి ఎమ్మెల్యే వసంత పరామర్శ

**జి.కొండూరు మేజర్ న్యూస్:** మండలంలోని పినపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మిద్దే సురేష్ (40) ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆటో డ్రైవర్ గా పని చేసుకుంటూ ఉపాధి పొందుతున్న సురేష్ మధుమేహం వ్యాధి కారణంగా అతని కాలి వేలిని ఇటీవల తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పినపాక గ్రామంలో సురేష్ నివాసానికి వెళ్లారు. అతని దీనావస్థ చూసి చలించిపోయారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించే విధంగా తక్షణమే చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ మేరకు తగు ఆదేశాలు జారీ చేశారు. మంచాన పడిన అతను తిరిగి కోలుకుని ఆటో తోలుతూ ఉపాధి పొందే విధంగా అందరం తగు చేయూత అందిద్దామని పార్టీ శ్రేణులకు సూచించారు. ఇందుకు టీడీపీ కుటుంబ సభ్యులు కూడా బాధ్యత తీసుకోవాలని, తన వంతు సాయం అందజేస్తానన్నారు. అలానే ఆటోకు కూడా కార్పొరేషన్ నుంచి రుణాన్ని ఇస్తామన్నారు. మిద్దే సురేష్ తల్లి ని ఒదార్చారు. ఆమెతో మాట్లాడుతూ మీ కుమారుడు త్వరలోనే కోలుకుంటాడని అధైర్య పడవద్దని పేర్కొన్నారు. ఇందుకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు తను అందిస్తానని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు భరోసా ఇచ్చారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం

## పినపాకలో రూ.56.65 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

## ప్రధాని మోడీకి, సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ పట్టిందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వారి అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపన గావించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.18.25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రహదారులను ప్రారంభించారు. రూ.18.40 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన 8 మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ.2.3లక్షలు వెచ్చించారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పి.ఎం.ఏ.జె.వై) నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.25 కోట్లతో రహదారుల అభివృద్ధి చేపట్టినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి సర్కారు అధికారం చేపట్టిన వెంటనే గుంతల రోడ్ల మరమ్మతులు చేపట్టిందన్నారు. కాగా కొన్ని రహదారులు పునఃనిర్మించాల్సి ఉందన్నారు. ఇందుకు గానూ రూ.2000 కోట్లతో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దార్శనికులు సీఎం చంద్రబాబు పీ4 విధానంతో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని మలచడంలో మంత్రి నారా లోకేష్ శ్రమిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక మైన దృష్టి పెట్టారన్నారు. అమరావతి నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు, రైతులకు ఉపాధి-ఆదాయం లభించనుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి గ్రామస్తుల నుంచి అపూర్వమైన స్వాగతం లభించింది. ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగానమ్మ అమ్మవారి అన్న సమా రాధనకు రూ.10,000లు అందించిన విక్కుర్తి శ్రీనివాస రావు



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ అమ్మవారి 50వ జాతర మహోత్సవమునకు ఈరోజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన వికృతి శ్రీనివాసరావు టిడిపి పార్టీ నాయకులతో పార్టీ కార్యకర్తలతో విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించి అమ్మవారి అన్న సమారాధనకు 10000 సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కోట యుగంధర్ వికృతి శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు, వారి. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కోడూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బడే గాంధీ, మాజీ ఎంపీటీసీ బడే వీరబాబు మాజీ ఎంపీపీ పెద్ది భాస్కరరావు మాజీ ఎంపీపీ మాచర్ల భీమయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు.

# పినపాక మాజీ సర్పంచి గరికపాటి జయపాల్ మనుమరాలిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** పినపాక గ్రామ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి జయపాల్ మనుమరాలు చిన్నారి జైస్లీ స్కార్లెట్ అన్నప్రాసన కార్యక్రమం ఇటీవల జి.కొండూరులో జరిగింది. దీని పురస్కరించుకొని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం జి.కొండూరు గ్రామంలోని గరికపాటి జయపాల్ నివాసానికి విచ్చేసి, ఆయన మనుమరాలు చిన్నారి జైస్లీ స్కార్లెట్ను ఆశీర్వదించారు. జయపాల్‌కి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ నియామకం



**వత్సవాయి,ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం మక్కపేట గ్రామానికి చెందిన తిరుమలగిరి దేవస్థాన చైర్మన్, ఏ పి పి ఎస్ ఏ డెమోక్రటిక్ ఎన్టీఆర్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ కార్యదర్శి, జగ్గయ్యపేట గాయత్రి బ్రాహ్మణ సంఘం కన్వీనర్, మక్కపేట శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ కరస్పాండెంట్‌గా ఉన్న కొమరగిరి రవీంద్ర భరద్వాజ్‌ని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమా ఖ్య రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరి గిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర కార్య దర్శిగా కొమరగిరి రవీంద్ర భరద్వాజ్‌ని నియమించటం పట్ల నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ప్రముఖులు, సభ్యులు, రాష్ట్ర, జిల్లా, డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అధినేతలు, మిత్రులు శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## రిటైర్డ్ ఎంఈఓ రామబ్రహ్మం గుండెపోటుతో మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి హరి రామబ్రహ్మం మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే, అవనిగడ్డ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సింహాద్రి రమేష్ బాబు నివాళులు అర్పించారు. బుధవారం రాత్రి హరి రామబ్రహ్మం గుండె పోటుతో ఆకస్మికంగా మరణించారు.విషయం తెలుసుకున్న సింహాద్రి రమేష్ బాబు గురువారం ఉదయం అవనిగడ్డ ఐదవ వార్డులోని హరి రామబ్రహ్మం గృహంలో మృతదేహానికి నివాళులు అర్పించారు. హరిరామబ్రహ్మం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దివిసీ మలో పలు మండలాలలో మండల విద్యాశాఖ అధికారిగా హరి రామబ్ర హ్మం చేసిన సేవలను ఈ సందర్భంగా రమేష్ బాబు గుర్తుచేసుకున్నారు. దివిసీమ ప్రజలకు హరి రామబ్రహ్మం గుర్తుంటారన్నారు. లెక్కల ఉపాధ్యాయునిగా హరి రామబ్రహ్మం తన వద్ద విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని ఈ సందర్భంగా రమేష్‌బాబు పేర్కొన్నారు.

## ఈనెల 5 నుండి ఉండ్రపూడిలో సీతారాముల కల్యాణ మహోత్సవాలు





**పామర్రు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి - పోల వరం అడ్డరోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.వి.ఎన్.వి.ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 5వ తేదీ శనివారం భజన కార్యక్రమాలు, 6వ తేదీ ఆదివారం ఉదయం 9. 45 గంటల నుండి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, 7వ తేదీన ఉదయం 10 గంటల నుండి మహా అన్న సమారాధన కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## బండ్రెడ్డి రామారావుకి నివాళులర్పించిన బండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్ తండ్రి రామారావు దశదిన కార్యక్రమాల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, బూరగడ్డ శ్రీకాంత్,కొండా మేస్త్రీ,గణేశ్,పృధ్వీ,వడ్డీ చిరంజీవి, ఈవనమణిబాబు జనసేన పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కేరింతల హోరులో కెయూ ఇంజనీరింగ్ విద్యార్థుల ఫేర్వెల్







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగో సంవత్సరం పూర్తి చేసుకుని బయటికి వెళ్తున్న విద్యార్థులకు మూడవ సంవత్సరం విద్యార్థులు ఫేర్వెల్ ఇచ్చారు. సముద్రపు హోరుకు ధీటుగా కేరింతల కొడుతూ ఉత్సాహంగా సందడి చేశారు... ఆటలు, పాటలు, సరదాలు, సెటైర్లతో కూడిన స్కిట్లు వంటి ఊపుతెచ్చే యంగ్ తరంగ్ కార్యక్రమాలతో కుర్రకారు ఆడిటోరియాన్ని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కూన రాంజీ మాట్లాడుతూ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే ఏ కార్యక్రమం అయినా వినూత్నంగా ఒక నూతన వరవడిలో ఉంటుందని తనకూడా ఇలాంటి విద్యార్థుల కార్యక్రమాలతో మమేకమవడం ఎంతో ఆహ్లాదాన్నిస్తుందన్నారు. ఇవన్నీ చూస్తుంటే నా ఇంజనీరింగ్ రోజుల గుర్తొస్తున్నాయని చెప్పుకొచ్చారు. క్యాంపస్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో రెండు విభాగాలైన సి ఎస్ సీ, ఈసీఈ నుండి దాదాపు 200 మంది విద్యార్థుల్లో సాధ్యమైనంత ఎక్కువమంది త్వరగా ఉద్యోగాలు సాధించి మూడో సంవత్సరం విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని అభిలషించారు. తదుపరి వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం వి బసవేశ్వర రావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల దినదిన ప్రవర్ధ మానమై వెలగాలని ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ కాలేజీ డీన్ ఆచార్య వైకే సుందర కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయ్ కుమారి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### పంట కాలువల మరమ్మత్తుల ముసుగులో..

# యధేచ్ఛగా దుర్వినియోగం అవుతున్న ప్రజాధనం !

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మాది రైతు ప్రభుత్వమని, రైతుల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉన్నామని చెప్పుకుంటున్న కూటమి నేతల మాటలు ఉత్త కట్టు కదలేనని వాస్తవంగా జరుగుతున్న పనులు చూస్తుంటే అర్థమవుతుంది. ఒక ప్రక్క పంటకు గిట్టుబాటు ధర లేక పండించిన వరి, అపరాల పంటలను తక్కువ ధరకు సైతం అమ్ముకోలేని స్థితిలో రైతులు నానా తంటాలు పడుతుంటే అవనిగడ్డ నియోజకవర్గంలో మాత్రం పంటకాలువల మరమ్మత్తుల ముసుగులో ప్రజాధనం నిలువు దోపిడీకి గురవుతున్నా పట్టించుకోని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పనితీరును యువనేత బడే గౌతమ్ తీవ్రంగా విమర్శించారు. పులిగడ్డ ఇరిగేషన్ పరిధిలో గల అవనిగడ్డ-నాగాయలంక సెంట్రల్ ఛానల్, అవనిగడ్డ నుండి బందలాయి చెరువు వంతెన వరకు 1700 మీటర్ల సైడ్ ఎర్త్ పనులు పేరుతో నామినేటెడ్ వర్క్ ను సృష్టించి అందుకు ఐదు లక్షల రూపాయలు కేటాయింపు చేసి ఇటీవలే ప్రారంభించి ముగించేసిన ఈ పని చూస్తే ప్రొక్లైనర్ తో నామమాత్రంగా సుమారు 30 గంటల లోపే ముగించేసిన ఈ పనికి 50 వేల రూపాయలు కూడా మించి ఖర్చు అవదని, కానీ ఆ పనికి ఐదు లక్షల రూపాయలు కేటాయింపు చూస్తుంటే ప్రజాధనం దారుణంగా దుర్వినియోగం అవ్వటం కాక మరేమిటని గౌతమ్ గురువారం పనులు పరిశీలించి ప్రశ్నించారు.



జరిగిన పని వలన రైతులకు మేలు జరగకపోగా తీసిన మట్టి చూస్తుంటే వర్షం పడినా లేదా కాలువ వదిలిన వెంటనే మట్టి కాలువలోకి జారి పూడిక ఏర్పడి దిగువ ప్రాంతానికి సజావుగా నీరు వెళ్లని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని గౌతమ్ తెలిపారు.పని జరిగిన ప్రాంతాన్ని మాజీ నీటి సంఘ అధ్యక్షులు వర్రే బసవరావు, వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులతో కలిసి స్వయంగా పరిశీలించిన గౌతమ్ జరిగిన పనిని పరిశీలించడానికి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ సిద్ధపడితే మీడియా ప్రతినిధుల సమక్షంలో జరిగిన అవినీతిని స్వయంగా రుజువు చేయగలనని గౌతమ్ సవాల్ విసిరారు.

# సునీత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తాం

### ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కో చైర్మన్ సంసాని శ్రీనివాసరావు



విజయవాడ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ : స్థానిక ఎనికెపాడు గ్రామంలో లో నివాసం వుంటున్న ఆర్.సునీత(44) అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఇంటి వద్ద బూజు దులుపుతుండగా బూజు కర్ర ప్రక్కనే వున్న ట్రాన్స్ఫార్మర్ కు తగిలి ప్రమాదం జరిగింది. విద్యుత్ ప్రమాదంలో గాయపడిన సునిత (ఔట్ సోర్సింగ్ డ్రైవర్ సోదరుడు ఏయస్ఎన్ రమేష్ సతీమణి) ఈ ప్రమాదంలో రెండు చేతులు ఒక కాలు పూర్తిగా తొలగించబడ్డాయి. కుటుంబానికి ఆమె కూడా సగం ఆధారం కావడంతో నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబానికి ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు పరామర్శించి (65,000/-) అరవై ఐదు వేలు రూపాయల చెక్ ని రాష్ట్ర ప్రభుత్వ వాహన డ్రైవర్ల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కో చైర్మన్ సంసాని శ్రీనివాసరావు అందజేశారు. ఆయనతో పాటు రాష్ట్ర ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ %ఒ% కాంట్రాక్ట్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పామర్తి నాగరాజు, రాష్ట్ర వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఈడుపుగంటి మోహనరావు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సునీత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. అలాగే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాము అన్నారు. అలాగే విద్యుత్ శాఖ మంత్రి ని కలిసి సునీత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. విద్యుత్ శాఖ ఉన్నత అధికారుతో మాట్లాడి నిస్సహాయ స్థితిలో వున్న సునీత కి తగు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్ర ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ డ్రైవర్స్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ చాలీ చాలని జీతాలతో కుటుంబ భారం మోయలేక అప్పులు చేసి జీవితం గడపడం కష్టమైనా పరిస్థితులలో మా ఔట్ సోర్సింగ్ డ్రైవర్ సోదరుడి సతీమణి కి జరిగిన విద్యుత్ ప్రమాదం చాలా బాధాకరమని ఈ విషయంపై విద్యుత్ అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయం తెలిసిన డ్రైవర్ సోదరులు అసోసియేషన్ సభ్యులు వారికి తోచిన సహాయం చేశారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర అధ్యక్షులు వారి చేతులమీదుగా సునీత భర్త రమేష్ కి చెక్ రూపంలో అందచేశారు. వెంటనే స్పందించి సహాయం చేసిన ప్రతి ఒక్క డ్రైవర్ సోదరుడికి, సహాయం చేసిన అందరికీ అవుట్సోర్సింగ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ అమరావతి తరుపున సభ్యుల్ని అందరిని అభినందించారు.

# ఇసుక కొరత లేకుండా చర్యలు

మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లాలో ఇసుక కొరత రానీయకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఆయన జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెమీ మెకనైజ్డ్ విధానంలో యంత్రాలతో ఇసుక తవ్వకాల కోసం పర్యావరణ అనుమతులు పొందామని తెలిపారు. పమిడిముక్కల మండలంలో పటమటలంక, పెనమలూరు మండలంలో చోడవరం, తోట్లవల్లూరు మండలంలో నార్త్ వల్లూరు, రొయ్యూరు వంటి 4 కొత్త రీచ్ లను ఎంపిక చేశామన్నారు. వీటన్నిటికీ త్వరితగతిన టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ఇసుక తవ్వకాలను ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సెమీ మెకనైజ్డ్ విధానం ద్వారా వినియోగదారులకు సమృద్ధిగా నాణ్యమైన ఇసుక లభించడంతోపాటు ధరలు తగ్గుతాయన్నారు. రానున్న వర్షాకాలంలో నిర్మాణ అవసరాలకు ఇసుక కొరత



లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు అన్ని ఇసుక స్టాక్ యార్డులలో సమృద్ధిగా ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ, గనుల శాఖ ఏడి శ్రీనివాసరావు, అసిస్టెంట్ జియాలజిస్ట్ కొండారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విలువల సమాజానికి విద్యార్థులే పునాదిరాళ్లు..



మచిలీపట్నం మేజర్ న్యూస్ : నేటి సమాజంలో నైతిక విలువలు దిగజారిపోతున్నాయని, బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులే ఉన్నత సమాజానికి పునాది రాళ్లు అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మచిలీపట్నం ఆర్కే జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు లంకిశెట్టి బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అత్యంత కీలకమైన దశ అని, తెలిసి తెలియని వయసులో అబ్బాయిలు అమ్మాయిలు గాడి తప్పడం వలన పలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇచ్చి తల్లితండ్రులు ఇబ్బందులు పడవద్దని అన్నారు. 18 సంవత్సరాలలోపు బాలికలపై ఏ విధమైన లైంగిక వేధింపులు గురి చేసిన పోక్సో చట్టం కఠినంగా ఉందని తెలియజేశారు. విద్యార్థులకు రూపాయి విలువ తెలిసేలాగా తల్లిదండ్రులు పెంచాలని, ప్రతిరోజు దినపత్రిక చదివే అలవాటు నేర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. భారతదేశంలో మచిలీపట్నానికి ప్రత్యేకమైన స్థానం ఉందని ఆంధ్ర పత్రిక కృష్ణ పత్రిక వంటి దినపత్రికలు పుట్టిన మచిలీపట్నం అని దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి ఇంగ్లీష్ డిగ్రీ కళాశాల నోబుల్ కళాశాలని, ఆంధ్ర బ్యాంకు ఏర్పడింది మచిలీపట్నం అని, జండా వీరుడు తోట నరసయ్య జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య భోగరాజు పట్టాభి సీతారామయ్య పుట్టిన భూమి బందరు అని తెలియజేశారు. మచిలీపట్నంలో మెడికల్ కాలేజ్ రావటం అభినందనీయమని వైద్యులు కావాలనుకున్న వారికి మచిలీపట్నం మెడికల్ కాలేజీ ఉపయోగపడుతుందని అన్నారు. ఆర్కే కాలేజ్ అధినేత బండి రామకృష్ణ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఫీజులు రాయితీ కల్పిస్తూ కార్పొరేట్ కాలేజ్ కంటే తక్కువ ఫీజుతో కళాశాల నిర్వహించడం వలన అనేకమంది పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకున్నారని అన్నారు. విద్యార్థి దశలో ఏ విధమైన క్రిమినల్ కేసు నమోదైన ఆ విద్యార్థి జీవితం భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారవుతుందని, ప్రభుత్వ ఉద్యోగాలకు పనికిరారని, విదేశాలకు వెళ్లడానికి పాస్పోర్ట్ కూడా రాదని తెలియజేశారు.. విద్యార్థులు ఎట్టి పరిస్థితులలో ఆత్మవిశ్వాసం కోల్పోకూడదని, విద్యార్థి ఎదుగుదలకు శిలా శిల్పం మీరేనని బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నం చుట్టుపక్క గ్రామాల్లో ఉన్న హైస్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షలలో మొదటి రెండవ స్థానం సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు మెమొంటోల్లు సర్టిఫికెట్లను లంకిశెట్టి బాలాజీ అందజేశారు. కళాశాల యొక్క ప్రగతిని ప్రిన్సిపాల్ శివరామకృష్ణ వివరించారు. వివిధ సబ్జెక్టుల్లో ఏ విధమైన జాగ్రత్త తీసుకోవాలో తల్లిదండ్రులకు ఆర్కే కళాశాల అధ్యాపకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులు, బాబు, న్యాయవాది జొన్నలగడ్డ వెంకట నాగరాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని ఆలపించిన భరతనాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# నారాయణ స్కూల్ లో ఘనంగా ఈ కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే -2025





మచిలీపట్నం మేజర్ న్యూస్ : గురువారం నారాయణ స్కూల్ లొ,కే జి గ్రాడ్యుయేషన్ డే ఆనందోత్సాహాలతో కూడిన కిండర్ గార్టెన్ యొక్క మైలురాయిని జరుపుకోవడానికి గుర్తించబడిన రోజు. చిన్న గ్రాడ్యుయేట్ల కోసం గ్రాడ్యుయేషన్ డే ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గౌరవనీయ ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, విశిష్ట అతిథిలుగా



విచ్చేసిన నారాయణ స్కూల్ ఏ జి యం,శ్రీనివాస్, ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ సరళ,,ప్రిన్సిపాల్ సీ హెచ్ సత్య వేణి, వైస్ ప్రిన్సిపాల్ డి చందన, స్వాగతోత్సవంతో కార్యక్రమం ప్రారంభించారు. కెజి విద్యార్థులు వైవిధ్య భరితమైన నృత్యాలతో ఆనందోత్సాహములతో కార్యక్రమములో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ సీ హెచ్ సత్య వేణి సమావేశానికి స్వాగతంపలుకుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, పిల్లల మధ్య బలమైన అనుబంధాన్ని, నెలకొల్పారు. పాఠశాల ఈ కిడ్స్ విద్యార్థుల కోసం నిర్వహించే కార్యక్రమలను వివరించారు. మచిలీపట్నం నారాయణ స్కూల్ ప్రాథమిక స్థాయి విద్యార్థులు,సంఘటనలను సముచితంగా పాల్గొంటూ వేదికను జయించారు. ముఖ్య అతిథి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలియజేశారు. అద్భుతమైన నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అభినందించుటమే కాక బాల గ్రాడ్యుయేట్లను ప్రత్యేకంగా, అభినందించారు. పిల్లలో నైతిక విలువలు పెంపొందించే విధంగా పెంచాలని, పని విలువ గుర్తించేటట్లు చూడాలన్నారు. విద్యార్థుల విద్యా నైపుణ్యం,ఇతర ప్రత్యేకతలు వివరిస్తూ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ప్రమోట్ కాబడిన విద్యార్థులను ఈ చామ్స్ వైస్ ప్రిన్సిపాల్ దివ్యవాణికి అప్పగించారు. ఈ కిడ్స్ విద్యార్థుల నృత్య ప్రదర్శనకు ప్రేక్షకులు ఆశ్చర్యపోయారు. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్షణం గ్రాడ్యుయేషన్ వేడుక ఉరిమే ఉత్సాహముతో కూడిన చప్పట్లు, ఆనందోత్సాహాల మధ్య జరిగిన,ఈ గ్రాడ్యుయేషన్ డే అతిథులకు సన్మానముతో ముగించారు.

## కలెక్టర్‌కి బీ.సీ సంక్షేమ సంఘం నాయకులు వినతి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి బీసీకి రుణం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీకి, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కృష్ణాజిల్లా వ్యాప్తంగా దాదాపు 8,000 మంది సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే కేవలం 1100 మంది బీ.సీలకు మాత్రమే రుణాలు అందించే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. దీనిని సవరించి దరఖాస్తు చేసుకున్న ప్రతి బీసీకి రుణం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరినట్లుగా తెలిపారు. అంతేకాకుండా చాలామందికి సిబిల్ పై అవగాహన లేకపోవడంతో దరఖాస్తుదారుల సిబిల్ ను పరిగణలోకి తీసుకోకుండా రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే మచిలీపట్నంలో దుకాణాలు కోల్పోయిన బి. సి. చిరు వ్యాపారులకు చేయూతను అందించే దిశగా వారికి రుణాలను అందజేయాలని జిల్లా బి.సి సంక్షేమ సంఘం తరపున కలెక్టర్ బాలాజీకు వినతిపత్రం సమర్పించడం జరిగిందని సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగి శివ, బెల్లంకొండ రవి, ధనికొండ చిన్ని, ఎం. ఏ. అన్సారి, భోగి రెడ్డి సుభాని, పెద్ది బోయిన సాంబ, ఎం. గోపి, చేబోయిన కోటేశ్వరరావు,తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## బండి గోపాలరెడ్డికి నివాళులు అర్పించిన ఎస్.ఎస్.ఆర్.

మరావతి మేజర్ న్యూస్ : తాను జన్మించిన కావలి తాలూకా చినక్రాక గ్రామ పెద్ద బండి గోపాలరెడ్డి వృద్ధాప్యంతో మరణించినట్లు వార్త తెలుసుకున్న ఈ గ్రామంలో జన్మించిన సీనియర్ పాత్రికేయులు ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుమారుడు జగన్మోహన రావుతో మాట్లాడి తన



ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఎప్రిల్ 3 వ తేదీన బండి గోపాలరెడ్డి పెద్ద కర్మ కార్యక్రమం జరుగుతుందని వారి కుమారుడు బండి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన కీ.శే. శ్రీధరమల్లె వెంకట సుబ్బారావు కుమారుడను అయిన తనకు ఈ గ్రామంతో, గ్రామ పెద్దలతో చిన్ననాటి నుండి మంచి అనుబంధం ఉందని చెప్పారు. తన పినతండ్రి శ్రీధరమల్లె వెంకట నారాయణ రావు, తన సోదరి ఆరిమండ్ల అంజనీ దేవి కూడా గోపాలరెడ్డి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని ఎస్.ఎస్.ఆర్. తెలిపారు.

## కృష్ణాజిల్లా బీఎస్పీ అధ్యక్షులుగా గుంటూరు నాగేశ్వరరావు



ఘంటసాల, మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా బీఎస్పీ అధ్యక్షుడిగా అవనిగడ్డ నియోజకవర్గానికి గుంటూరు నాగేశ్వరరావుని నియమిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ నియామక పత్రాన్ని విజయవాడలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు చేతుల మీదుగా అందజేశారన్నారు. అనంతరం కృష్ణా జిల్లాకు చెందిన నాయకులు కార్యకర్తలు గుంటూరు నాగేశ్వరరావును శాలువాతో సత్కరించి సన్మానించారు ఆయనకు అభినందనలు తెలిపారు.

## షెడ్యూల్ ప్రకారం మంచినీటి సరఫరా

నందిగామ, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్: పురపాలక సంఘ పరిధిలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగముగా అదనపు మంచినీటి సరఫరా కొరకు కీసర ప్రధాన పంపింగ్ స్టేషన్ రెండు రెండు 30 హెచ్.పీ బోరు వేయుట జరుగుతుందని కమిషనర్ రమణబాబు తెలిపారు. పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ సదరు బోర్లకు ఇంటర్ కనెక్షన్లు ఇచ్చుటకు, ఆర్ అండ్ బి రిజర్వాయర్ దగ్గర ప్రధాన వాటర్ సప్లై పైప్ లైన్ల వాల్వ్ రీప్లేస్మెంట్ మంచినీటికి అసౌకర్యం కలుగకుండా పట్టణములోని సరఫరా జరుగునని తెలిపారు.



# విద్యార్థుల విజయానికి వేదికగా గ్రాడ్యుయేషన్ డే





శ్రీ చైతన్య ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మీ

కృష్ణలంక మేజర్ న్యూస్ : స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో 5వ తరగతి గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మీ ఉన్నత విద్య ప్రాధాన్యాన్ని విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఆమె మాట్లాడుతూ పిల్లల ముందు చదువు పట్ల జిజ్ఞాసని అంటే ఇష్టాన్ని కలిగించి కష్టపడి కాదు, ఇష్టపడి చదవాలన్న ఉద్దేశంతో ఘనంగా నిర్వహించే కార్యక్రమం గ్రాడ్యుయేషన్ డే అన్నారు. విద్యార్థి జీవితంలో ముఖ్యమైన మైలు రాయి ప్రాథమిక విద్యను ముగించి ఉన్నత విద్యకు అడుగు పెట్టడం విజయానికి ఒక వేదిక అన్నారు. జీవన నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించడానికి, లక్ష్యాలను సాధించడానికి, ఆత్మవిశ్వాసం, ప్రోత్సాహంతో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించే ధ్యేయంతో గ్రాడ్యుయేషన్ డేని నిర్వహిస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రతి విద్యార్థి జీవితంలో నిరంతరం చదవడం, నేర్చుకోవడం ఒక ప్రక్రియ అన్నారు. నిరంతరం చదువు కొనసాగించడం వలన ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేశారు. పిల్లలు వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ జి.యం. యం. మురళి కృష్ణ, ఆర్.ఐ.జె. రాజేష్ బాబు, ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# పటమట నారాయణ ఇ.ఎం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

విజయవాడ, మేజర్ న్యూస్ : పటమట నారాయణ ఇ.ఎం స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థులు యుకెజీ తరగతులు పూర్తి చేసుకుని ప్రాథమిక తరగతులలో అడుగు పెడుతున్న సందర్భంగా వారికి సర్టిఫికెట్స్ ఇచ్చి విద్యార్థులను ప్రోత్సాహించారు. అలాగే ఈ చాంప్స్ విద్యార్థులు వారి యొక్క ప్రాథమిక తరగతులు పూర్తి చేసుకుని ఉన్నత పాఠశాలలో అడుగు పెడుతున్న సందర్భంగా వారికి కూడా సర్టిఫికెట్స్ ఇచ్చి ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌత్ కోస్ట్ ఆర్ అండ్ డి హెడ్ మరియా పాట్రిక్, గౌరవ అతిథులుగా క్లస్టర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, కోఆర్డినేటర్ చందన పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో ఉన్నత చదువులను చదువుకొని గొప్ప స్థాయిలో ఎదిగి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రీ ప్రైమరీ పిల్లల్ని సైతం ఆట, పాట, మాటల్లో తర్ఫీదు ఇవ్వాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లుగా తెలిపా రు.



స్కూల్‌లో ఇటువంటి కార్యక్రమాలు చేయడం విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని విశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విశ్వాసం పట్టుదల విజయానికి మెట్లుగా మారతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వరాల జల్లు కురిపించిన ఎమ్మెల్యే వసంత

పినపాకలో ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక సందర్శన

ఇప్పుడు ఉన్నత స్థితిలో ఉన్న వారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే

నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివాను

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పినపాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వరాల జల్లు కురిపించారు. ఇక్కడ ప్రాథమికోన్నత పాఠశాలను హైస్కూలుగా అప్ గ్రేడ్ చేస్తామని పేర్కొన్నారు. ఇక్కడ చదివే విద్యార్థిని, విద్యార్థులలో టాపర్స్ గా నిలిచిన వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, ఇందుకు తన స్వంత నిధుల నుంచి రూ.50 వేలను చెక్కు రూపంలో అందజేశారు.అలాగే తల్లిదండ్రులు కోల్పోయిన గరికపాటి ఇందు అనే విద్యార్థినికి రూ.15 వేల చెక్కును అందజేశారు. ఈ విద్యార్థినికి ఇంటర్ మీడియట్ వరకు ఇలానే ప్రతి ఏడాది ఆర్థికసాయాన్ని తన స్వంత నిధుల నుంచి అందజేయనున్నట్లు ప్రకటించారు. జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం పర్యటించారు.

పినపాక గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థిని, విద్యార్థులను పలు విషయాలపై ప్రశ్నించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నత స్థితిలో ఉన్న వారెందరో ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అభ్యసించారని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, దివంగత నేత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కనటమే కాదు వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చుతూ విద్యార్థిని, విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పలువురికి రూ.65 వేలు ఆర్థిక సహాయం

తూర్పు టీడీపీ కార్యాలయంలో అందజేసిన గద్దె క్రాంతి

విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ : తూర్పు నియోజకవర్గంకు చెందిన పలువురికి విద్యా, వైద్యం, వివాహ కార్యక్రమాలకు మొత్తం రూ.65 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతి కుమార్ గద్దె ఫౌండేషన్ ద్వారా అందజేశారు. గురువారం సాయంత్రం తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గద్దె క్రాంతి కుమార్ ఈ ఆర్థిక సహాయాలను అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ శాసనసభ్యులు గద్దె రామమోహన్ సేవా కార్యక్రమాల ద్వారానే రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. గన్నవరం నుంచి కూడా ఇప్పటివరకు నిత్యం పేదవారికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఉపాధి మార్గాలు చూపిస్తూ, వైద్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎంతోమందికి ఆర్థిక సహాయాలు అందజేశారన్నారు. ఈ ఆర్థిక సహాయాలను 18వ డివిజన్‌కు చెందిన గోళ్ళ రవి కిరణ్ కు రూ.10 వేలు, యేసమాల దుర్గారావుకు రూ.10 వేలు, సావిడి నాగ లక్ష్మికి రూ.5 వేలు, 5వ డివిజన్ కు చెందిన మరీదు రాజేశ్వరికి రూ.10 వేలు, 7వ డివిజన్ కు చెందిన నల్లూరి పాల్ కు రూ.10 వేలు, 15వ డివిజన్ కు చెందిన గ్రంధి ప్రశాంతికి రూ.10 వేలు, మాచవరంకు చెందిన ఎం.శ్రీనుకు రూ.10 వేలు చొప్పున గద్దె క్రాంతి కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిపాటి దేవానంద్, వేముల దుర్గారావు, దోమకొండ రవి, తలపాటి ప్రసాద్, నిమ్మగడ్డ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## శిరీష మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా



కోడూరు మేజర్ న్యూస్ : వేసవి నేపథ్యంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక చొరవతో కోడూరు మండలం చింతకోళ్ల గ్రామస్థులకు తాగునీరు అందించారు. గురువారం ఉదయం మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరవై వేల లీటర్ల వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మండలి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఈ తాగునీటి సరఫరాను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

## అప్పసాని వెంకట సురేష్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు మేజర్ న్యూస్ : గడ్డమణుగు గ్రామానికి చెందిన అప్పసాని వెంకట సురేష్ ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో గాయత్రి అపార్ట్మెంట్లో గృహప్రవేశం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్యనారాయణ స్వామి వారి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అప్పసాని వెంకట సురేష్ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999